ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 9
సంచిక : 11
పేజీలు : 3
బుధవారం, జూలై 30, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## వృద్ధాశ్రమంలో సింగరేణి సిఎండి జన్మదిన వేడుకలు

**టి మీడియా, జూలై 29, పినపాక ప్రతినిధి:**



సింగరేణి సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో సిఎండి బలరాం ( ఐఆర్ఎస్) జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో మణుగూరు, అశ్వాపురంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సేవా సమితి, సేవా సభ్యులు యస్ డి నాసర్పాషా,జమీల దంపతుల కుమారుడు హుమాయున్ లాహ్యా దంపతుల ఆధ్వర్యంలో అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి క్వింటా బియ్యం, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయగా, సేవా కార్యదర్శి షేక్ షా రవూఫ్ దంపతుల ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కేక్ కటింగ్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు.అనంతరం వృద్ధాశ్రమం ఆవరణలో సేవా సమితి సభ్యులు వృద్ధులతో కలిసి పండ్ల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏరియా సింగరేణి సేవా కార్యదర్శి షేక్ షాకీరా రవూఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి సంస్థకు ఎండిసీ

మిగతా 3లో

# వేడినీటి థెరపీకి మణుగూరు

**-అధికారులకు కలెక్టర్ ఆదేశం - అరుదైన ఉష్ణగుండాలు? గుర్తింపు**



**టి మీడియా,జులై 29, పినపాక ప్రతినిధి :**
హిమాచల్‌ప్రదేశ్‌లోని మణికరణ్ ఉష్ణగుండాల పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కులు జిల్లాలోని పార్వతి నది ఒడ్డున ఉన్న ఈప్రాంతం హిందూ, సిక్కు మతస్థులకు చాలా పవిత్రమైన ప్రదేశం. ఇక్కడి శివాలయం, గురుద్వారా, పార్వతిలోయ సహజ సౌదర్యం, ట్రెక్కింగ్ వంటివి పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. హిమాచల్‌ప్రదేశ్‌లోని వశిష్ఠ ఆలయం, ఉత్తరాఖండ్‌లోని గౌరికుండ్, తపోవన్ ప్రాంతాల్లోని సహజసిద్ధమైనటువంటి వేడినీటి బుగ్గలు పర్యాటకంగా ప్రకృతి ప్రేమికుల ఆదరణ పొందుతున్నాయి.రాష్ట్రంలోనే అరుదైన ఉష్ణగుండాలను మణుగూరులో గుర్తించారు. ఇటీవల వీటిని కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ ఇటీవల సందర్శించి ఇక్కడ వేడినీటి థెరపీ కేంద్రాలు నెలకొల్పేందుకు ప్రణాళికలు రచించాలని అధికారులను ఆయన ఆదేశించారు. వేడినీటి థెరపీ కేంద్రాలు మొదలెడితే ఎలా చేయాలని అన్న దానిపై యోచిస్తున్నారు. ప్రకృతి ఒడిలో ఒదిగిన మణుగూరులో ఉష్ణగుండాలు, వాటర్?ఫాల్స్, చారిత్రక ఆలయాలు, గోదావరి తీరం, సింగరేణి గనుల లాంటివి పర్యాటకధామంగా మార్చే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఒకేప్రాంతంలో హెల్త్, ఎకో, టెంపుల్, మైనింగ్, ఆధ్యాత్మిక టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి.

**ఆరోగ్య పర్యాటకానికి అనువైన స్థలం**
మణుగూరులో ఉన్న ఉష్ణగుండాల ప్రకృతి ప్రసాదించిన వరం అని చెప్పవచ్చు. ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకునేందుకు సహజ ఖనిజాలతో కూడిన వేడినీటిని ఉపయోగించే ప్రాచీన చికిత్స పద్ధతే వేడినీటి థెరపీగా వ్యవహరిస్తున్నారు. ఉష్ణగుండాలలోని నీరు సాధారణంగా మెగ్నీషియం, సల్ఫర్, కాల్షియం, సోడియం వంటి ఖనిజాలను కలిగి ఉంటుంది. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు వివరిస్తున్నారు. ఉష్ణగుండాలను వెల్‌నెస్ సెంటర్?గా మార్చటం ద్వారా ఆరోగ్య పర్యాటకాన్ని ప్రోత్సహించవచ్చు. స్థానిక సంస్కృతితో కలిపి ఆయుర్వేద చికిత్సలు, [illegible] కేంద్రాలను ఏర్పాటు చేస్తే ఎంతో మందికి ఉపాధి కూడా లభిస్తుంది.

**జలపాతాల సోయగం ఆధ్యాత్మిక వైభవం**
మణుగూరు సమీపంలో వానాకాలం మాత్రమే కనిపించే వెన్నెల, కట్టుమల్లారం వాటర్?ఫాల్స్ ప్రకృతి ప్రేమికులను విశేషంగా ఆకట్టుకుంటాయి. ఈ ప్రాంతాలను ఎకో టూరిజం స్పాట్?లుగా మార్చవచ్చు. ట్రెక్కింగ్, క్యాంపింగ్ సౌకర్యాలు సమకూర్చవచ్చు. ఇప్పటికే ఇక్కడికి వాలీడేస్?లో, వీకెండ్స్?లో స్థానికులు వచ్చి సమయం గడుపుతుంటారు. కాకతీయుల కాలం నాటి శివాలయంలో రెండు శివలింగాలు ఒకదానిపై ఒకటి ఉండటం ప్రత్యేకం ఇక్కడి ప్రత్యేకత.

**గోదావరి తీరం రామాయణ కావ్యం**
రామాయణంతో సంబంధం కలిగిన పర్ణశాల ఆధ్యాత్మిక టూరిస్ట్?లకు మరో ఆకర్షణ. మణుగూరు సమీపంలోని గోదావరి నదిపై పడవ ప్రయాణం ద్వారా పర్ణశాలకు చేరుకోవటమనేది ఒక అద్భుతమైన

మిగతా 3లో

# చేనేత కార్మికులకు సబ్సిడీలకి చర్యలేంటి

**-పెండింగ్ లో ఉన్న వాటి వివరాలేంటి. -లోక్ సభలో ఎంపీ రఘురాం రెడ్డి**



**టీ మీడియా, జూలై 29 ఢిల్లీ:** జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం ( ఎన్ హెచ్ డీపీ) ద్వారా చేనేత కార్మికులకు సబ్సిడీలను సకాలంలో పంపిణీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టిందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా మంగళవారం ఈ అంశాన్ని ప్రస్తావించారు. జిల్లాల వారీగా పెండింగ్, ప్రయోజనం పొందిన కార్మికుల వివరాలు తెలపాల్సిందిగా కోరారు. కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.జాతీయ చేనేత అభివృద్ధి ( ఎన్ హెచ్ డీపీ)కార్యక్రమంలో భాగంగా.. చేనేత కార్మికులు, అర్హత కలిగిన ఏజెన్సీలకు రెండు విడతలుగా నిధులు విడుదల చేస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. ఇందుకోసం రాష్ట్రాల నుంచి.. ప్రతిపాదనలు సకాలంలో అందాల్సి ఉంటుందని చెప్పారు. 2019- 20 నివేదిక ప్రకారం దేశంలో 35.22 లక్షల మంది హ్యాండ్లూమ్ ( చేనేత%డ% అనుబంధ) కార్మికులు ఉన్నట్లు కేంద్ర జౌళి శాఖ మంత్రి తెలిపారు. గతంలో నమోదు చేసుకున్న కార్మికులకు సంబంధించి..పెహచాన్, ఈ - పెహచాన్ కార్డులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి 28 నుంచి ప్రారంభించిన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా.. మరో 15, 000 మందికి ఈ -పెహచాన్ కార్డులకు ఆమోదం లభించినట్లు చెప్పారు. 2011 - 22 నుంచి 2025 -26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ముద్ర రుణం, బీమా, వెల్ఫేర్ మొదలైన వాటి ద్వారా.. మొత్తం 6.27 లక్షల మంది చేనేత కార్మికులు ప్రయోజనం పొందినట్లు తెలిపారు. నిధుల విడుదలకు సంబంధించి.. చేనేత జౌళి రాష్ట్ర కమిషనర్ లేదా డైరెక్టర్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి ప్రాజెక్టు కమిటీ( ఎస్ఎల్ పీసీ), డబ్ల్యూ ఎల్సీ ఆధ్వర్యంలో స్థానిక కమిటీ పర్యవేక్షిస్తుందని వివరించారు.



# కేంద్ర మతతత్వ రాజకీయాలు చేస్తుంది

**- రాష్ట్ర ప్రభుత్వం ఒక్క హామీ నెరవేర్చడం లేదు**

**-సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని**

**టీ మీడియా, జూలై 29 ,కొణిజర్ల** :మండల కేంద్రంలో ని శ్రీరామ కళ్యాణ మండపంలో సీపీఎం వైరా డివిజన్ సమావేశం దుగ్గి కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు లు హాజరు అయ్యారు.ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కేద్రం ప్రభుత్వ ప్రజల్లో మత విశ్వాసాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని. కేంద్ర ప్రభుత్వం

మిగతా 3లో

# అదనపు కలెక్టర్ శ్రీజ ఆకస్మిక తనిఖీ



**టీ మీడియా ,జులై 29, పాలేరు ప్రతినిధి:**
తిరుమలాయపాలెం మండలంలోని చంద్రు తండా గ్రామపంచాయతీలో అదనపు కలెక్టర్ శ్రీజ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలో ఇటీవల డెంగ్యూ కేసులు నమోదు కావడంతో ఆమె ఆసుపత్రిని సందర్శించి వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి, రోగులకు మెరుగైన వైద్యం అందించాలి ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ఫార్మసీలను తనిఖీ చేసి,స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.డెంగ్యూ నివారణ చర్యల్లో భాగంగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలి
డి-వాటరింగ్ నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల వద్ద ర్యాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో

మిగతా 3లో



## అనారోగ్యంతో లాలమ్మ మృతి

### నివాళులు అర్పించిన కురుమసంఘం నాయకులు

**టీ మీడియా ,జూలై 29 ,కొణిజర్ల** :కొణిజర్ల గ్రామానికి చెందిన కురుమ సంఘం మండల నాయకులు బండారు రాధకృష్ణ మాతృమూర్తి బండారు లాలమ్మ(85) అనారోగ్యంతో మంగళవారం తెల్లవార జామున మృతి చెంది%శీ%ది.అమే మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నం మల్లేశం కురుమ,గొర్రెల కాపర్ల సహకార సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గూదే భద్రయ్య,కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల మధు గ్రామానికి చేరుకొని ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.మృతురాలికి ఒక కుమారుడు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.సంఘం నాయకులు కుటుంబ సభ్యులను ఓదార్చారు.మృతురాలి మనవడు బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి ఓదాలో వున్నారు.ప్రస్తుతం జిల్లా కోర్టులో అడ్వకేట్ గా పనిచేస్తున్నారు.కురుమ సంఘం విధ్యాకమిటి జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు.లాలమ్మ మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొని ఓదార్చారు.అమే ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ పలువురు నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు అచ్చన శ్రీను,సంఘం మండలాధ్యక్షులు బండారు రాంబాబు,నరసింహారావు, తుప్పతి శ్రీను,చింతల ఆదిరెడ్డి,కృష్ణ,సవళ్ల సత్యం,బిజెపి పార్టీ మందలాద్యాక్షులు తుప్పతి నరేష్,లింగయ్య తదితరులు నివాళులు అర్పించారు.



## డోలమైట్ మైన్ కార్మిక సంఘం అధ్యక్షుడిగా శివాజీ

**టీ మీడియా,జులై29, సింగరేణి (కారేపల్లి):**
విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థ డోలమైట్ మైన్ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) నూతన కమిటీని ఎన్నుకున్నారు. మాదారం యూనియన్ కార్యాలయం నందు మంగళవారం రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడిగా కొల్లి శివాజీ, గౌరవ అధ్యక్షులుగా కొల్లి వీరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం శివలాల్, వైస్ ప్రెసిడెంట్ గా కె వి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా బీ.ఈరు, అదనపు కార్యదర్శిగా బి చందు, కోశాధికారిగా సిహెచ్ గోపాల్ రావు, ఉప కోశాధికారిగా అబ్దుల్ అజీజ్, బీ.రాందాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా బీ.మోహన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులైన శివాజీ, ఈరు లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు యూనియన్ తరపున నిరంతర పోరాటం కొనసాగిస్తామన్నారు. డోలమైట్ మైన్స్ నందు ఖాళీ అయిన ఉద్యోగాలు యాజమాన్యం తక్షణమే భర్తీ చేయాలని కోరారు. ప్రభావిత గ్రామాల్లో అభివృద్ధి పనులకు యాజమాన్యం నిధులు మంజూరు చేయాలన్నారు.

## 31 న సాంఘిక గురుకులంలో స్పాట్ కౌన్సిలింగ్

**టీ మీడియా,జులై29, సింగరేణి (కారేపల్లి):**
కారేపల్లి శ్రీ కవిత ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ఇల్లందు లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్లకు ఈనెల 31 తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కందాల లిల్లీ తెలిపారు. ఎంపీసీలో 8, బైపిసి లో 23 సీట్లు ఖాళీగా ఉన్నాయని వాటికి స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. కళాశాలలో చేరదలుచుకున్న వారు 31 తేదీన ఉదయం 9 గంటల వరకు కళాశాలకు చేరుకొని అడ్మిషన్ ప్రక్రియలో పాల్గొనాలని కోరారు.



# డ్రయినేజీ వ్యవస్థ మెరుగుపరచాలి

### కూనవరం గ్రామపంచాయతీ ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా

**టీ మీడియా ,జూలై 29 మణుగూరు**
కూనవరం గ్రామంలో డ్రయినేజీ వ్యవస్థ మెరుగుపరచాలని, గ్రామ మధ్యలో ప్రవహిస్తున్న కోడిపుంజుల వాగుకు ఇరువైపులా కాంక్రీట్‌తో రీవిట్ మెంట్ నిర్మించాలని, వలస ఆదివాసీ గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ రేగులగండి గ్రామ ఆదివాసీలు అభివృద్ధికి ఆమడ దూరంలో నివసిస్తున్నారని, వారికి మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కూనవరం గ్రామ పంచాయతీకి కూతవేటు దూరంలో ఉన్న రేగుల గండి గ్రామానికి కనీస రహదారి సౌకర్యం లేదన్నారు. ఆదివాసీలకు అనారోగ్య సమస్యలు వస్తే ఆదివాసీలు కూనవరం వరకు రోగులను మంచంపై మోసుకొచ్చే పరిస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో అంతర్గత రహదారులు లేక అనేక ఇ బ ్బ ం ద ు ల క ు గురవుతున్నారని ఆయన అన్నారు. ప్రాథమిక పాఠశాల భవనం చుట్టూ ప్రహరీ గోడ లేదన్నారు. ఇటీవల కురుస్తున్నటువంటి వర్షాలకు నీరు పాఠశాల చుట్టూ మడుగులుగా ఏర్పడి నిల్వడంతో అందులో దోమలు వృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నైనారపు నాగేశ్వరరావు, బండారి సారిక, గుండి భీమయ్య, కారం భీమయ్య, గంగరాజు, దేవయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌డిఆర్ ఎఫ్ బృందంచే విద్యార్థులకు అవగాహన

**టి మీడియా, జూలై 29, పినపాక ప్రతినిధి:**



బూర్గంపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎన్ డి ఆర్ ఎఫ్ ( నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ )బృందం గోదావరి వరదలు, విపత్తు సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గోదావరి వరదల పట్ల మనల్ని,మనం కాపాడుకోవడం, ఇతరులను కాపాడడం పట్ల అవగాహన కల్పించారు. అనుకోకుండా పడిపోయిన వ్యక్తికి సి పి ఆర్ చేసి బ్రతికించే విధానం,అగ్ని ప్రమాదం, గ్యాస్ లీక్ తదితర సమయాలలో మనల్ని మనం కాపాడుకోవడం పట్ల ప్రదర్శన రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బూర్గం పాడు తహసిల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, ఎస్సై మేడ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా, ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీనివాసరావు, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

**టి మీడియా, జూలై 29, ముదిగొండ :**



ముదిగొండ మండలంలోని ముదిగొండ,మేడేపల్లి సొసైటీ,ఎరువుల దుకాణాల్లో రైతులకు యూరియా అందుబాటులో ఉంది ఇప్పటివరకు 612 మెట్రిక్ టన్నులు కేటాయించగా 102 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచాం యూరియా అవసరమైన రైతులు ఆందోళన చెందకుండా యూరియాని సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపిన మండల వ్యవసాయ అధికారిణి సరిత.



## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**టి మీడియా, జూలై 29, ముదిగొండ :**
ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు అందిన ఈ చెక్కులను కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజ్గర్, గ్రామశాఖ అధ్యక్షుడు పల్లెపొంగు రమేష్ లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల్లో ఎర్రగడ్డ బాబుకు 25,000, పొదీల దుర్గకు 60,000, కామిశెట్టి జ్యోతికి 26,000 మంజూరయ్యాయి. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పోతురాజు పురుషోత్తం యాదవ్, పూజల యాదగిరి గౌడ్, మారుతి వీరయ్య, సయ్యద్ నాగుల్మీరా, గడ్డం బాబు, నాగచారి సహా గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**టి మీడియా, జూలై 29, పినపాక ప్రతినిధి:**
అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు పోలీసులు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ,ఫోన్ కాల్స్, సోషల్ మీడియా, ఫిషింగ్ మెసేజ్‌లు,ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారం ఎవరితో పంచుకోవద్దని. బలమైన పాస్‌వర్డులను ఉపయోగించాలని. ఆన్‌లైన్‌లో డబ్బు లావాదేవీలు చేసే ముందు ధృవీకరణ చేసుకోవాలని, సైబర్ మోసానికి గురైనట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు . విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పోలీసు వారికి సమాచారం అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యన్ శేషుబాబు, ఏఎస్ఐ రామచంద్రారెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉద్యాన పంటలపై అవగాహన

**టీ మీడియా, జులై 29, పాలేరు ప్రతినిధి:**
తిరుమలాయపాలెం మండలంలోని వివిధ గ్రామాల్లో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీ. ఎం వి.మధుసూదన్ పర్యటించి పిండిప్రోలు, తేట్టాలపాడు మరియు తాళ్లచెరువు గ్రామాలలో సాగు లో ఉన్న ఉద్యాన పంటలు అయిన ఆయిలపామ్, బొప్పాయి, అరటి సాగు మరియు పందిరి కూరగాయలు, బంతి పూల క్షేత్రాలను సందర్శించి, సాగు పై అవగాహన కల్పించారు. అలాగే మండలం లో ఉన్న మిరప నర్సరీ లను తనిఖీ చేసి తగు సూచనలు తెలియజేశారు. అలాగే రాజారా%శీ% గ్రామం లో కొత్తగా ఆయిలపామ్ ప్లాంటేషన్ ను సందర్శించి సాగులో మెలుకువలను మరియు ఆయిలపామ్ సాగుకు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ ల గురుంచి వివరించారు. ఈ కార్యక్రమం లో పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి పి . అపర్ణ మరియు గోద్రెజ్ కంపెనీ క్షేత్ర స్థాయి సిబ్బంది లక్ష్మణ్ రావు, అజయ్ కుమార్, వెంకటేష్ మరియు రైతులు డి . శ్రీనివాస్, నరసింహారావు, శేషగిరిరావు , నరేందరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేడినీటి థెరఫీకి

అనుభవం. సింగరేణి ఉపరితల గనుల్లో జరిగే కార్యకలాపాలు, భద్రాద్రి థర్మల్ ప్లాంటులో విద్యుత్తు తయారీని వీక్షించేలా మైనింగ్ పర్యాటకాన్ని అభివృద్ధి చేయవచ్చు.

## కేంద్ర మతతత్వ రాజకీయాలు చేస్తుంది

నూతనంగా బ్రిటిష్ ప్రభుత్వంతో జీరో టారిఫ్ అగ్రిమెంట్ వల్ల రైతు సోదరులకు తీవ్ర నష్టం జరుగుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సరిగా నెరవేర్చట్లేదని విమర్శించారు. రానన్న పంచాయతీ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందని ద్రాక్ష లెక్క వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్ర మొత్తం మీద 4500 ఇల్లు ఇస్తున్నామని లెక్క చూపించి గ్రామాల వారిగా రానా పంచాయతీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రానా ఎన్నికల్లో సిపిఐ తరపున కచ్చితంగా ప్రతి గ్రామంలో పోటీ చేయాల్సిందే అని సూచించారు. వీలైనంతవరకు పొత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ల పెల్లి కృష్ణ, కే నాగేశ్వరరావు, సుంకర సుధాకర్, మచ్చ మణి, చలపతిరావు, కొప్పుల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ శ్రీజ

ఉండాలన్నారు
గ్రామ యువతను టీమ్‌లుగా ఏర్పాటుచేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు అలాగే ప్రజలలో సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచాలి, అనారోగ్యబారిన వారు వెంటనే సి హెచ్ సి లేదా జిల్లా ఆస్పత్రులకు తరలించాలని .గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు మురుగు కాలువలలో నీరు నిలకడ నివారించాలి వీధుల్లో థీమొఫాస్ స్ప్రే చేసి దోమల నివారణ చర్యలు తీసుకోవాలన్నారుఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి టి. రాంబాబు జిల్లా వైద్యాధికారి వి. సుబ్బారావు ఎంపీడీఓ ఎస్.కె. సిలార్ సాహెబ్ ఎంపీఓ సూర్యనారాయణ పి హెచ్ సి డాక్టర్ వసుంధర పంచాయతీ కార్యదర్శి చంద్రు తండా మాజీ సర్పంచ్ శ్రీ బోడ మంచా నాయక్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాల్లో జమ కాని గ్యాస్ సబ్సిడీ

### -మూడు నెలల నుంచి ఎదురుచూపు

### -బ్యాంకుల వద్దకు వెళ్లి ఆరా

**టీ మీడియా ,జులై 26 ,ముదిగొండ :**
రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మూడు, నాలుగు మాసాలుగా వంట గ్యాస్ సబ్సిడీ అందడం లేదు.గ్యాస్ డెలివరీ అయిన తర్వాత వారం, పది రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో జమ కావాల్సిన గ్యాస్ సబ్సిడీ జమ కావడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. పథకం ఆరంభమైన తర్వాత కొద్ది రోజుల వరకు సబ్సిడీ సొమ్ము జమ అయినప్పటికీ మూడు, నాలుగు మాసాల నుంచి జమ కావడం లేదని చెబుతున్నారు. దీంతోలబ్ధిదారులుగ్యాస్ఏజెన్సీలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూతమఖాతాలనుచెక చేసుకుంటున్నారు. సబ్సిడీసొమ్ము జమకాలేదని చెప్పడంతో నిరాశతో వెనుతిరుగుతున్నారు.ఏడాదిన్నర క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ప్రకటించింది. ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకం ఒకటి. ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం, మహిళా సంఘాల సభ్యులకు నెల నెలా 2,500 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం, 500 రూపాయలకే వంట గ్యాస్ సబ్సిడీ పథకం ఉంది. కాంగ్రెస్ అధికారం చేపట్టిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకంలో ఒకటైన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఆరంభించారు. అలాగే 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ సభల్లో ఐదు గ్యారంటీ పథకాల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అందులో గ్యాస్ సబ్సిడీ కోసం 2,01,996 కుటుంబాలకు చెందిన వాళ్లు దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత గతేడాది మార్చిలో 500 రూపాయలకే వంట గ్యాస్ సబ్సిడీ పథకాన్ని ఆరంభిం చారు. కొన్ని రోజుల పాటు సబ్సిడీ సొమ్ము లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయినప్పటికీ, మూడు, నాలుగు నెలల నుంచి సబ్సిడీ సొమ్ము జమ కావడం లేదని చెబుతు న్నారు. ప్రస్తుతం సిలిండర్ ధర 915 రూపాయలు ఉండగా, లబ్ధిదారులు ఆ మొత్తాన్ని చెల్లిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 40.71 రూపాయల వరకు సబ్సిడీ జమ చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం 374 రూపాయల సబ్సిడీ జమ చేయాల్సి ఉంది. అలాగే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ సబ్సిడీ గ్యాస్ పథకం వర్తించడం లేదు. ఆన్‌లైన్‌లో సక్రమంగా పేర్లు నమోదు చేయక, ఇతరత్రా ఇబ్బందులు, ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ ఇవ్వక పోవడం వల్ల వారికి పథకం వర్తించడం లేదు. ప్రభుత్వం స్పందించి సబ్సిడీ సొమ్మును విడుదల చేసి, పథకం వర్తించని వారికి దరఖాస్తు చేసుకునేందుకు, దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని కోరుతున్నారు.

# ఇండ్ల పనులు వేగవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**టీ మీడియా, జూలై 29,ఖమ్మంబ్యూరో:**ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.రఘునాథపాలెం మండలం పువ్వాడ నగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను మంగళవారం తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి, వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారును కలెక్టర్ ఆదేశించారు.ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని, మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలనిఅన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరపు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, మన దగ్గర పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఇవో దీక్షా రైనా, రఘునాథపాలెం తహసిల్దార్ శ్వేత, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టా పాస్ బుక్ లు అందించాలి

### -గొర్రెపాటి రమేష్

**టీ మీడియా, జులై 29, పాలేరు ప్రతినిధి:**
తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత భూముల క్రమబద్ధీకరణ పేరుతో సాదాబైనామీలో లక్షల దరఖాస్తులు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని ఆ దరఖాస్తులను గత ప్రభుత్వం పరిశీలన చేయటం లో ఫెయిల్ అయింది నేడు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ పేరు మార్చి భూభారతి పేరుతో భూములను క్రమబద్ధీకరిస్తామని చెప్పి మాటలకే పరిమితం అయ్యారు తప్ప దరఖాస్తుదారుల ను పరిశీలించడం లేదు అని అన్నారు.అనేక వందల కొలది మండలంలో సదాబినామిలో దరఖాస్తులు చేసుకొని రైతాంగం ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని ఎప్పుడు క్రమబద్ధీకరణ జరుగుతుందో తెలియని ఆందోళనలో రైతులు ఉన్నారని తక్షణమే ఆ దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో అందరికీ పట్టా పాస్ పుస్తకాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అచ్చ ఉప్పలయ్య పోలపొంగు నాగయ్య గొర్రెపాటి వీరస్వామి పోటు పెంటయ్య వెంకటేశ్వర్లు షబీర్ శ్రీకాంత్ మలుసూరు తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధాశ్రమంలో సింగరేణి సిఎండి జన్మదిన వేడుకలు

**మొదటిపేజీ తరువాయి**

అనే గర్వం లేకుండా సింగరేణి కార్మిక కుటుంబాలతో మమేకమై సింగరేణి సంస్థ పురోగతికి పాటుపడుతున్న సిఎండి బలరాం పర్యావరణ ప్రేమికులుగా ఎంతో గుర్తింపు పొందారన్నారు. ధనం మూలం ఇదం జగత్ నిన్నటి మాట అయితే పచ్చదనం మూలం మిదం జగత్ నేటి బలరాం మాట అనే విధంగా పచ్చదనం పెంపుకై ఆయన చేస్తున్న కృషిని వారు అభినందించారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులు బాల వెలుగు చిన్నారులు సేవా సమితి సభ్యులు సేవ సభ్యులు బలరాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా, జమీలా బేగం, షాకీరాబేగం ,పులి శెట్టి సంధ్య, సామాజిక కార్యకర్త బౌద్ధమత అభిమాని అంగోత్ మంగీలాల్,సామాజిక సేవకులు కర్నే బాబురావు, ఉప్పల శివరామకృష్ణ, వృద్ధాశ్రమం నిర్వాహకులు షెహనాజ్ బేగం మహరాజ్ దంపతులు, బాల వెలుగు నిర్వాహకులు బి జగన్మోహన్ రెడ్డి, సుహాసిని దేవి, చంద్రకళ, పాయం కుమారి, తదితరులు పాల్గొన్నారు.




## సిఎండి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం

**టి మీడియా, జూలై 29, పినపాక ప్రతినిధి:**
సింగరేణి సిఎండి బలరాం( ఐఆర్ఎస్ ) పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మణుగూరు కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి, సిఎండి బలరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రక్తదాన శిబిరంలో 111 మంది దాతలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కోల్ మైన్స్ అధికారులు దానం చేసిన రక్తం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సింగరేణి సంస్థ గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, సిఎండి బలరాం సారథ్యంలో సంస్థను లాభాల బాటలో నడిపిస్తున్నారని, సింగరేణి కేవలం బొగ్గు పై ఆధారపడకుండా సిఎండి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కోల్ మైన్స్ అధికారులు పాల్గొన్నారు.

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook